క్లుప్తంగా

నిడగల్లులో రేబిస్ టీకాలు



కుక్కకు వాక్సిన్ వేస్తున్న డాక్టర్ ఎస్. రామారావు

సీతానగరం: రేబిస్ వ్యాధి పట్ల జంతువుల పెంపకం దారులు జాగ్రత్తలు జాగ్రత్తలు పాటించాలని మండల పశువైద్యాధికారి ఎస్.రామారావు సూచించారు. ప్రపంచ జోనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని వెటర్నరీ ఆస్పత్రులు, రైతు భరోసా కేంద్రాలలో పెంపుడు కుక్కలకు గురువారం రేబిస్ నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కల వల్ల పెంపకం దారులకు కూడా రేబిస్ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రేబిస్ వ్యాధినిరోధక టీకాలు వేస్తున్నట్లు చెప్పారు. మండలంలోని 130 పెంపుడు కుక్కలకు టీకాలు వేశామని తెలిపారు.

నందమూరి ఫ్యాన్స్ వితరణ



సంతుకు నగదు అందజేస్తున్న నందమూరి ఫ్యాన్స్

పార్వతీపురం: పట్టణంలోని వివేకానందకాలనీ మూడవవార్డులో నివాసం ఉంటున్న ముగడ హరిప్రసాద్ (సంతు) ఎనిమిది నెలలుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ కారణంగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ విషయం తెలుసుకున్న పార్వతీపురం పట్టణ నందమూరి సేవా సంఘం ఆయన కుటుంబానికి గురువారం రూ.25వేల నగదు వితరణగా అందజేసింది. కార్యక్రమంలో సేవాసంఘం అధ్యక్షుడు యడ్ల శ్రీను, ఎస్.ఆదినారాయణ, సంతు, నాగరాజు, పి.సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా 'జగనన్న సురక్ష'



ధ్రువపత్రాలు అందిస్తున్న వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి, తదితరులు

సాలూరు: మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. కురుకుట్టి, పెదబోరబంద సచివాలయాల్లో స్థానిక సర్పంచ్‌లు వంతల ఎండమ్మ, కళ్లేపల్లి సరస్వతి అధ్యక్షతన తహసీల్దార్ బాలమురళీకృష్ణ, ఎంపీడీఓ రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. కురుకుట్టిలో జరిగిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్, ఏఎంసీ చైర్‌పర్సన్ దండి అనంతకుమారి మాట్లాడుతూ, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు అవసరమైన వారికి 11 రకాల ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాల్లో జేసీఎస్ కన్వీనర్ కళ్లేపల్లి త్రినాథ, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు సుబ్బారావు, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు..



బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులు అర్పిస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు: భారతదేశ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర నివాళులర్పించారు. జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక ఉప ముఖ్యమంత్రి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రాజన్నదొర మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, మంత్రిగా, రాజకీయ వేత్తగా బాబూ జగ్జీవన్‌రామ్ ఎనలేని సేవలందించారని కొనియాడరు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మిత్ర పురుగులతో లాభం



రైతులతో మాట్లాడుతున్న ఏఓ అనురాధపండా

సాలూరు: మిత్ర పురుగులతో పంటలకు లాభం చేకూరుతుందని ఏఓ అనురాధ పండా అన్నారు. మండలంలోని మామిడిపల్లిలో నిర్వహించిన డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, వరి పంటకు ఆశించే తెగుళ్లు, మిత్ర పురుగులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఏఏ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో మెరుగైన సంస్కరణలు

- కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర



సాలూరు: మహిళలకు జగనన్న అమ్మఒడి చెక్కు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

సాలూరు:

చిన్నారులు బాగా చదువుకుని ఉన్నత స్థానాలు అధిరోహించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యారంగంలో మెరుగైన సంస్కరణలు తీసుకువచ్చారని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. పట్టణంలోని దాసరవీధి కల్యాణమంటపంలో గురువారం నిర్వహించిన నాలుగో విడత జగనన్న అమ్మఒడి పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విద్యారంగంలో ఇంగ్లిష్ మీడియం, 'మనబడి నాడు - నేడు', అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, తదితర ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి కావాల్సిన అన్ని సౌకర్యాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. అన్ని రకాల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌స్థాయికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గతంలో వెలవెలబోయిన ప్రభుత్వ పాఠశాలలు నేడు విద్యార్థులతో కళకళలాడుతున్నాయని చెప్పారు. విద్యారంగంలో అగ్రగామిగా ఉన్న కేరళ రాష్ట్రాన్ని త్వరలోనే మన రాష్ట్రం అధిగమిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. విదేశీ విద్య పథకం ద్వారా ప్రపంచంలో గుర్తించిన 200 యూనివర్సిటీల్లో చదివేందుకు ఒక్కో విద్యార్థికి రూ.50 లక్షల నుంచి కోటీ 50 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తోందని చెప్పారు. విద్యార్థులు బిడియాన్ని విడనాడి నాణ్యమైన విద్యాసముపార్జన చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థుల తల్లులకు అమ్మఒడి చెక్ అందజేశారు. అలాగే పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ, విద్యారంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రపంచ చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ జర్జాపు దీప్తి, వైస్ చైర్మన్ వంగపండు అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ సువ్వాడ గుణవతమ్మ, మున్సిపల్ కమిషనర్ శంకరరావు, ఎంఈఓలు రాజకుమార్, దాసు, కౌన్సిలర్లు, నాయకులు జర్జాపు ఈశ్వరరావు, సూరిబాబు, దండి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



సాలూరు: హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

విద్యారంగానికి పెద్దపీట..

పాచిపెంట: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి విద్యారంగానికి పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ బద్నాన ప్రమీల అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అమ్మఒడి నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, పిల్లల చదువు తల్లిదండ్రులకు భారం కాకూడదనే ప్రధాన ఉద్దేశంతోనే అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద వంటి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలు ఎలా ఉండేవి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనే విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులందరూ గమనించాలన్నారు. గతంలో రేషన్ సరుకులు కూడా సక్రమంగా అందే పరిస్థితి ఉండేది కాదన్నారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అవినీతిరహితంగా అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్మఒడి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలనాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాచిపెంట వీరంనాయుడు, డోల బాబ్జి, వైస్ ఎంపీపీలు మీసాల నారాయణ, కోరిపల్లి రవీంద్రనాథ్, జేసీఎస్ కన్వీనర్ తట్టికాయల గౌరీశ్వరరావు, పార్టీ నాయకులు కలువలపల్లి పెద్దిబాబు, సేనాపతి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



పాచిపెంట:విద్యార్థులు తల్లిదండ్రులకు చెక్కు అందజేస్తున్న ఎంపీపీ బద్నాన ప్రమీల, తదితరులు

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జోగారావు

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు

పార్వతీపురంటౌన్: సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని బందలుప్పి, చినబొండపల్లి గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష క్యాంప్ కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష క్యాంప్ ఆవశ్యకతను, అవసరాన్ని గురించి ప్రజలకు సవివరంగా తెలియజేయడం వల్ల ఈ మంచి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవడం చాలా సంతోషదాయకమన్నారు. కొత్తగా మంజూరైన 11రకాల సేవల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే జోగారావు అర్జీదారులకు ఆయా సచివాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకుల సమక్షంలో అందజేశారు. అనంతరం వేదికల వద్ద ప్రజా దర్బారు నిర్వహించి స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేశారు. జగనన్న సురక్ష కార్యక్రమం పూర్తి ఆశయం నెరవేరేలా వలంటీర్లు వారి పరిధిలో ఉన్న ప్రజల సమస్యలు ఇంకా ఏవైనా మిగిలి ఉంటే గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, సచివాలయం ఉద్యోగులు దగ్గర ఉండి చూసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్‌ఎంపీపీలు, వైఎస్సార్‌సీ మండల అధ్యక్షుడు, మండల అధికారులు ఎంపీడీఓ, తహసీల్దార్, మండల సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, సచివాలయం ఉద్యోగులు, వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో శ్రీరామ రక్ష

సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకం ప్రజలందరికీ శ్రీరామరక్ష అయిందని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. ఈ మేరకు గురువారం గాదెలవలస, దయానిధిపురం గ్రామాల్లో మండల అధికారులు ఎంఎల్ఎస్ ప్రసాద్, డీటీ పిచిట్టెమ్మ ల ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష గ్రామ సభల్లో ఎమ్మెల్యే అలజంగి జోగారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 11రకాల ధ్రువీకరణ పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అర్జీదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు బొన్నా అన్నపూర్ణమ్మ, తెంటు రామారావు, ఎంపీటీసీ వై.అరుణకుమారి, వ్యవసాయసలహాకమిటీ జిల్లా చైర్మన్ వి.నాగేశ్వ రరావు, ఎంపీడీఓ ఎంఎల్ఎన్ ప్రసాద్, ఆర్ఐ ఎన్ శ్రీనివాసరావు, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు బి.చిట్టిరాజు, జెడ్పీటీసీ ఎం.బాబ్జీ, పార్టీ మండల నాయకుడు బి.శ్రీరాములు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు టి.వెంకటప్పలనాయుడు, పార్టీ మండల నాయకులు పి.ఈశ్వర నారాయణ, బి.తిరుపతిరావు, రాధాకృష్ణ, బి.సత్యనారాయణ, పార్థసారథి, వై గోపాలనాయుడు, ముకుందరావు, సచివాలయ ఉద్యోగులు, పలుగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.



సీతానగరం: గాదెలవలసలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు

ప్రజలకు మేలు..

పాచిపెంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజల ఎంతో మేలు చేకూరుతుందని ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర అన్నారు. మండలంలోని కర్రివలస, మాతుమూరు సచివాలయాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజాసంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారని వివరించారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు వర్తించని వారిని గుర్తించి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే 11 రకాల ధ్రువపత్రాలను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం నిర్వహణ పట్ల అధికారులు, సచివాలయ ఉద్యోగులు అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని సచివాలయ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్నాన ప్రమీల, స్థానిక సర్పంచ్‌లు పెద్దింటి గంగమ్మ, బోను ఉషారాణి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పాచిపెంట వీరంనాయుడు, డోల బాబ్జీ, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గొట్టాపు ముత్యాలునాయుడు, వైస్ ఎంపీపీ కొరిపల్లి రవీంద్ర, జేసీఎస్ కన్వీనర్ తట్టికాయల గౌరీశ్వరరావు, నాయకులు కలువలపల్లి పెద్దిబాబు, దండి కొండలరావు, బోను ధనుంజయరావు, బోను మురళి, మర్రి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర

నూకలవాడలో ఫ్యామిలీ డాక్టర్ శిబిరం



వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి

బలిజిపేట: స్థానిక పీహెచ్‌సీ పరిధిలో ఉన్న నూకలవాడ గ్రామంలో వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి గురువారం ఫ్యామిలీ డాక్టర్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 75మందికి, కేంద్రం వద్దకు రాలేని వారి ఇళ్లకు వెళ్లి సేవలు అందించారు. ఆరోగ్యరీత్యా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణప్రాంతంలో నివసించే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఇంటివద్దకే వైద్యులు వచ్చి వైద్యసేవలు అందిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల వద్దకు వెళ్లి చిన్నారులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హితవు పలికారు. కదలలేని రోగుల ఇళ్లవద్దకు వెళ్లి వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటింటికీ తిరిగి సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఎనీమియాతో బాధపడుతున్నవారు పోషకాహారం అధికంగా పాలు, గుడ్లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ ఎస్‌వీ రమణ, ఎంఎల్‌హెచ్‌పీ పవిత్ర, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో హెచ్‌ఎంలది కీలకపాత్ర



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ

బలిజిపేట: ప్రధానోపాధ్యాయులది విద్యాభివృద్ధిలో కీలకపాత్ర అని ఎంఈఓ సామల సింహాచలం అన్నారు. ఈ మేరకు ఆయన బలిజిపేట ఎంఆర్‌సీలో గురువారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. జేవీకే కిట్లలోని అన్ని వస్తువులు విద్యార్థులకు అందించి వారితో బయోమెట్రిక్ వేయించాలని సూచించారు. డ్రాపవుట్స్ లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. విద్యా బోధనలో నూతన అధ్యాయంగా డిజిటల్ బోధన వస్తోందని దానికి సంబంధించి ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. నూతన విద్యావిధానాన్ని పాఠశాలల్లో చక్కగా అమలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ-1 సామల సింహాచలం, ఎంఈఓ-2 కె.శ్రీనివాసరావులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అధిక దిగుబడికి మేలైన పద్ధతులు పాటించాలి

సీతానగరం:

ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడులు సాధించడానికి డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులు మేలైన పద్ధతులు పాటించాలని ఏఓ ఎస్.అవినాష్ సూచించారు. ఈ మేరకు మండలంలోని ఆర్.వెంకంపేటలో సర్పంచ్ పి శ్రీనివాసరావు అధ్యక్షతన ప్రి-బ్యాలెట్ బాక్స్ పద్ధతిపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రి-బ్యాలెట్‌బాక్స్ విధానం ద్వారా శత్రు, మిత్ర పురుగుల మీద ఎంతవరకు అవగాహన కలిగి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. అలాగే పురుగుల వల్ల వచ్చే లాభనష్టాలపై రైతులకు పలు సూచనలు చేశారు. మండలంలోని వరినారు మడులు వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండి పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో వర్షాలు కురవడంతో వరినారు మడులు తేరుకున్నాయన్నారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు, డాక్టర్ వైఎస్సార్ పొలంబడి రైతులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫెయిలైన విద్యార్థులకు అవకాశం

బలిజిపేట: ఇంటర్‌మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలలో ఫెయిల్ అయి ఉండిపోయినవారు తిరిగి ద్వితీయ సంవత్సరంలో చేరి ఫెయిల్ అయిన పరీక్షలు రాసుకునే అవకాశం ఉందని బలిజిపేట జీజే కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అన్నదాతకు అండదండలు

- సీతానగరం మండల రైతులు 10,245మంది
- ఆర్బీకేలు 20,
- రైతుభరోసా పొందిన రైతులు 9,696మంది
- చేకూరిన లబ్ధి రూ.13.08 కోట్లు
- విత్తనాలు ఎరువులు అందుకున్న రైతులు 9,850 మంది
- పనిముట్లు పొందిన రైతులు 100 మంది
- ఉద్యాన సబ్సిడీ పొందిన వారు 266మంది
- కలిగిన లబ్ధి రూ.3.36 లక్షలు



పెదభోగిలి ఆర్బీకేలో ఎరువులు తనిఖీ చేస్తున్న కలెక్టర్ నిషాంత్ కుమార్ (ఫైల్)

సీతానగరం:

ఒకప్పుడు రైతులన్నా, వారి కష్టాలన్నా ఎవరికీ పట్టేది కాదు. అలాంటి వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వారి సంక్షేమం కోసం రైతు భరోసా కేంద్రాలు(ఆర్బీకేలు) ఏర్పాటు చేశారు. ఇవి ప్రస్తుతం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఆర్బీకేలను ఏర్పాటు చేసిన నాలుగేళ్లలో అవి రైతు నేస్తాలుగా మారాయి.

గ్రామంలోనే అన్ని రకాల సేవలు

గతంలో ఏ అవసరం వచ్చినా మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి రైతులు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ప్రతి గ్రామంలోనూ ఆర్బీకే ఏర్పాటు చేయడం వల్ల రైతులు వారి సొంత ఊరిలోనే అన్ని రకాల సేవలు పొందుతున్నారు.

కియోస్కోతో ప్రయోజనాలు

ఆర్బీకేల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కియోస్కో యంత్రాల ద్వారా రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయి. వారికి కావాల్సిన అన్ని రకాల సబ్సిడీ ఎరువులు, విత్తనాలు 48 గంటల్లోనే నేరుగా అందుతున్నాయి.

ఎరువులు, విత్తనాలు, యంత్రాల పంపిణీ

ఆర్బీకేల ద్వారా సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు పంపిణీ చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ పనిముట్లతో పాటు ట్రాక్టర్లను కూడా అందజేస్తున్నారు.

ఈ క్రాప్ బుకింగ్, పంటనష్ట పరిహారం

ప్రతిరైతు తాను సాగు చేసిన పంటకు సంబంధించి ఈ క్రాప్ బుకింగ్ చేసుకుంటున్నాడు. తద్వారా విపత్తులు, తుఫాన్లకు పంటలు నష్టపోతే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందే అవకాశం ఉంది. ఈ క్రాప్ సర్టిఫికెట్ ద్వారా బ్యాంకులు రైతులకు పంట రుణాలను అందజేస్తున్నాయి.



రామవరం ఆర్బీకే కేంద్రం



కాశీపేట ఆర్బీకేలో పంపిణీకి సిద్ధంగా విత్తనాలు

ఈక్రాప్‌తో ఎంతో మేలు



ఆర్బీకే సిబ్బంది ప్రతి ఏడాది ఖరీఫ్, రబీ సీజన్‌లో చేపట్టే ఈ క్రాప్ బుకింగ్‌తో మాకు ఎంతో ప్రయోజనం కలుగుతోంది. ప్రకృతి వైపరీత్యాలతో పంటనష్టం వాటిల్లితే పంటల బీమా పథకం కింద నష్టపరిహారం ఇస్తున్నారు. రైతుల కోసం కష్టపడుతున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటాం.

– ఎం.నాగభూషణరావు, పోడురైతు, సీతానగరం

అందుబాటులో ఎరువులు, విత్తనాలు



ఆర్బీకేల్లో ప్రభుత్వం అన్నిరకాల ఎరువులు, సబ్సిడీపై విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచుతోంది. సీజన్లతో సంబంధం లేకుండా ఆర్బీకేల్లో అన్నీ దొరుకుతున్నాయి. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ఎరువులు, విత్తనాలు లభిస్తున్నాయి.

– అంబటి కృష్ణంనాయుడు, రైతునాయకుడు, అంటిపేట

నాలుగేళ్లుగా రైతు భరోసా



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆర్బీకేల ద్వారా నాకు నాలుగేళ్లుగా రైతు భరోసా వస్తోంది. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం ఇచ్చే రైతు భరోసా డబ్బు పంటల సాగుకు ఎంతో ఉపయోగపడుతోంది.

– బక్కు సూర్యనారాయణ,రైతు బక్కుపేట,సీతానగరం.